01ATP01_01ATP01.qxd 01-05-2023 PM 11:08 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 02 మే 2023 పేజీలు : 04


# స్పందనలో 284 అర్జీలు

- అర్జీదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి
- సెలవు దరఖాస్తులను 24 గంటలకు ముందే సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



స్పందనలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మే 1 ప్రభాతవార్త**

అర్జీదారుల పట్ల అధికారులు మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సూచించారు. సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 284 అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, సహాయ కలెక్టర్ ఎస్.ప్రశాంతకుమార్, డిఆర్ఒ గాయత్రిదేవి, అన్సెట్ సిఇఒ కేశవనాయుడు, ఆర్డీఒ మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కోసం వివిధ కార్యాలయాలకు విచ్చేసి అర్జీలను సమర్పిస్తూ వుంటారన్నారు. అలాంటి అర్జీదారుల పట్ల అధికారులు ప్రత్యేకించి మండల స్థాయ అధికారులు మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఎవరిని అగౌరవపరచరాదని అర్జీదారులు దురుసుగా ప్రవర్తించినప్పటికి అధికారులు సంయమనం పాటించాలన్నారు. సచివాలయం సిబ్బంది సైతం ఇలాగే వ్యవహరించాలన్నారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించి తదనుగుణంగా తగు సూచనలు జారీ చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువ శాతం అర్జీలు రెవెన్యూశాఖకు సంబంధించి వస్తున్నాయన్నారు. అందులో ముఖ్యంగా భూ సమస్యలు, సర్వే చేయలేదని, తదితర అంశాలపై వస్తున్నాయన్నారు. వీటిని తహాశీల్దార్ల వద్ద నుండి సచివాలయం వరకు గల సిబ్బంది సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతు భరోసా అందలేదని అనేక పిటిషన్లు వస్తున్నా యన్నారు. వాటి పరిష్కారం కోసం జిల్లా స్థాయి అధికారుల నుండి గ్రామ మండల స్థాయి వ్యవసాయ హార్టికల్చర్ అధికారులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు ఎప్పటికప్పుడు ఎన్యుమరేట్ చేయాల్సి వుందని, వర్షం పడిన మరుసటిరోజే క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు వెళ్లి నష్టం అంచనాలు తయారు చేయాలన్నారు. అలాగే పశుసంవర్ధకశాఖ అధికారులు కూడా నష్టపోయిన వారి వివరాలను సేకరించాలన్నారు. 24 గంటల నుండి 48 గంటల్లో పరిష్కరించాల్సిన అర్జీలు నాలుగు మిగతా 2 లో

# పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులతో దాడి

- గడపగడపకు కార్యక్రమంలో ఉద్రిక్తత
- పలువురు అసమ్మతి నేతలు అరెస్టు
- పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- గొడవలకు ఆర్థిక మూలాలు దెబ్బతీయడమే ప్రధాన కారణమా..?



శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న మహిళలు, గ్రామస్తులు, చేతులెత్తి నమస్కరిస్తున్న శంకరన్న



పోలీసులతో వాగ్వాదం చేస్తూ గొడవలకు దిగిన ఈదులబళ్లాపురం, రేణుకానగర్ గ్రామస్తులు

**సోమందేపల్లి, మే 01 ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టన గడపగడప కార్యక్రమం సోమందేపల్లిమండలంలో అబాసుపాలైంది. ప్రభుత్వ పనితీరు, కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధిని ప్రజలకు చేరువ చేయడంలో నాయకుల అవగాహన రాహిత్యంతో అబాసుపాలైంది. సాక్షాత్తు మాజీరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రస్తుత పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై అసమ్మతి నేతల తీరు వైసీపీ పార్టీకి తీరని రీతిలో నష్టం దాపురించేలా సోమందేపల్లి మండలంలో జరిగిన సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ.. వివరాలలోకి వెళితే.. గడపగడప కార్యక్రమం సోమవారం మండలంలోని చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లి, ఈదులబళ్లాపురం పంచాయితీ రేణుకానగర్‌లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉదయం 8 : 30 గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై పెనుకొండ, హిందూపురం రహదారిలో రేణుకాగనర్ సమీపంలో వెళ్తుండగా వైసీపీ అసమ్మతి వర్గ నాయకుడు ఈదులబళ్లాపురం సర్పంచు కుమారుడు నాగభూషణరెడ్డి, వందలాది మంది తన అనుచరులతో కలిసి శంకర్‌నారాయణ కాన్వాయ్‌ను అడ్డుకోవడం, కారుపై దాడి చేయడం, చెప్పుల వర్షం కురిపించడం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ చేతకాని ఎమ్మెల్యే, దద్దమ్మ వంటి పరుశ పదజాలంతోనే కాక బాషకు అందని రీతిలో తిట్ల పురానం కురిపిస్తూ కాన్వాయ్‌ను అటకాయించారు. మా గ్రామంలో అడుగు పెట్టడానికి వీల్లేదని, వెనక్కి తిరిగి వెళ్లాలని పెద్ద ఎత్తున మహిళలతో కలిసి గిడవలకు దిగారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర ఏళ్ల గడుస్తున్న సందర్భంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మా గ్రామానికి రావడం ఎంత వరకు సబబు అంటూ గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం తారు రోడ్డు లేదని, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యతో కేవలం 20 ఇళ్లు ఉన్న చిన్న గ్రామం కుదేలైపోతోందని నిలదీశారు. ఏమి చేయని ఎమ్మెల్యే మాకెందుకు అంటూ పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ కాన్వాయ్‌కి అడ్డంగా పడుకునాన్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు ఏమి చేయలేని స్థితిలో మిగతా 2 లో

# ఆంధ్ర రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన అరాచకుడు సిఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా, మే 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అభివృద్ధిని అమడదూరం నెడుతూ అంధకారంలోకి నెట్టిన అరాచకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం పుట్టపర్తి తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నందు పల్లె మాట్లాడుతూ, స్వప్రయోజనాల కోసం అహర్నిశలు పరితపించే జగన్ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలి నాలుగు సంవత్సరాల వ్యవధిలో అక్రమాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు, భూకబ్జాలు, అరాచకాలతో విలయ తాండవం చేశారన్నారు. రాష్ట్రంలో ఆదాయ వనరులు అభివృద్ధి చేయకపోగా, రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి రుణాంధ్రప్రదేశ్‌గా మార్చారని, రాష్ట్రంలో ప్రతి మనిషిపై దాదాపురూ.1.70 లక్షల అప్పు ఉందంటే రాష్ట్రం ఎటువైపు ప్రయాణిస్తోందో అర్థం కావడం లేదన్నారు. నిరుద్యోగ యువకులు ఉపాధి లేక, ఏమిచేయాలో దిక్కుతెలియక అంతర్మథనంతో కుమిలిపోతున్నారని, అభివృద్ధి, సంక్షేమం రెండూ సంక్షోభంలో పడ్డాయన్నారు. శాంతిభద్రతులు సన్నగిల్లాయని, అక్రమ మైనింగ్, నకిలీ మద్యం బ్రాండ్లతో వేల కోట్ల రూపాయల అక్రమార్జన సాగిస్తున్న వైసిపి నేతల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి పార్టీ చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలు తెలుగుదేశం పార్టీకి కలిసొచ్చే అంశాలన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడు, సొంత సంపాదనమీద యావ కలిగిన అపర కుబేరుడు అయిన సిఎం ఎవరంటే ఎవరినోటైనా సత్వరం వచ్చే సమాధానం ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలైన బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, సామకోటి ఆదినారాయణ, సాలక్కగారి శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ రఫీ, ఎల్ఐసి నరసింహులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన గ్రీవెన్స్‌లో అత్యధికంగా రెవెన్యూ సమస్యలే

- అధికారులు సకాలంలో లక్ష్యాలను చేరుకోవాలి - కలెక్టర్ పి.అరుణ్‌బాబు



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన గ్రీవెన్స్‌లో అత్యధికంగా రెవెన్యూకు సంబందించిన సమస్యలేనని, తదుపరి స్థానంలో పంచాయతీరాజ్, హౌసింగ్ తదితర శాఖలవి ఉన్నాయని, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన అభివృద్ధి పనులను సకాంలో పూర్తి చేసి అధికారులు తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. స్పందన అర్జీల విషయంలో నాణ్యత, గడువు, పరిష్కారంతదితర అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండే మానిటర్ చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం శ్రీ సత్యసాయి జిల్లాకు సీనియర్ ఐఎఎస్ అధికారి చక్రధర్ బాబును జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 3వ తేదిన ఆయన జిల్లాకు రావడం, స్పందన కార్యక్రమంలో కొత్తజిల్లాలో యేడాది పాటు నిర్వహించిన స్పందన అర్జీలను ఏ స్థాయిలో పరిష్కరించారో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అందుకు అన్ని శాఖల అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్ తెలియజేశారు. స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు సమయానికి రావాలని, ప్రతి ఒక్కరూ ఎట్టిపరిస్థితుల్లోనూ తప్పకుండా కార్యక్రమానికి హాజరు కావాల్సిందేనన్నారు. కొంత మంది అధికారులు రెండు జిల్లాలకు పని చేస్తున్నందున ఒక వారం అనంతపురం మరో వారం శ్రీ స త్య సా యి జి ల్లా లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. వచ్చిన గ్రీవెన్స్‌లు ఆయా శాఖల పరిధిలో రీఓపెన్ కాకుండా పరిష్కరించేలా సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్‌లను నియమించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి డాష్‌బోర్డు నుండి మాట్లాడుతారని, ప్రభుత్వం స్పందనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో పరిస్కారమయ్యే ప్రతి గ్రీవెన్స్‌ని ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలోనే నాణ్యమైన పరిష్కారం అందిస్తే ఆర్‌డిఓ, ఇతర పై స్థాయికి గ్రీవెన్స్ అర్జీలు రావని, క్షేత్ర స్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, మిగతా 2 లో

# కర్ణాటకలో బిజెపి ఓటమి తథ్యం

- గిడుగు రుద్రరాజు - అభివృద్ధిలో ప్రధాని విఫలం





పట్టణంలో కెఎస్‌ఆర్టిసిలో ఓటర్లకు ఓటు అడుగుతున్న మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి, విలేకర్ల సమావేశంలో మాట్లాడుత్ను ఏపిపిసిసి గిడుగు రుద్రరాజు

**మడకశిర టౌన్, మే 1 ప్రభాతవార్త**

ప్రస్తుతం జరగనున్న కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులు, పలువురు సినీ తారలు ఎంత ప్రచారంచేసినా అక్కడ భారతీయ జనతాపార్టీ ఓడిపోవడం ఖాయమని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం పావగడ, కొరటి గెరేనియోజకవర్గాలలో ఎన్నికలప్రచారంలో పాల్గొనడానికి ఆయన విచ్చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. స్వగ్రామమైన నీలకంఠాపురంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాల గడిచినప్పటికీ నేటికీ విభజన హామీలు అమలు చేయడం లేదని అందులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో విడిపోయిన ఆంధ్ర రాష్ట్రానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు, విద్యా సంస్థలు ఏర్పాటు కూడా చేయలేదన్నారు.

ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు సుధాకర్, దేవకుమార్, కోటా సత్యం, శంకర్, ఆదిశేషరెడ్డి, కేటి శ్రీధర్, నరసింహులు, బాలాజీ మనోహర్, మంజునాథ, వరదరాజులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్‌కు 140 సీట్లు ఖాయం

- ఏపిలో జగన్ పాలన హింసాత్మకం - పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు





బాలాజీ నివాసంలో పిసిసి అధ్యక్షున్ని కలిసిన నాయకులు , మీడియాతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

**హిందూపురం, మే 1 ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 140 సీట్లు గెలుచుకుని అధికారం కైవశం చేసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జోస్యం చెప్పారు. ఆయన కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వెళుతూ మార్గమధ్యంలో సోమవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంకు వచ్చారు. ఆ పార్టీ స్థానిక సీనియర్‌నేత బాలాజీమనోహర్ నివాసంలో అల్పాహారవిందు స్వీకరించారు. తదుపరి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు ఆనుకుని వున్న 12 జిల్లాల్లో తెలుగువారి ప్రాబల్యం ఎక్కువగా వుందని ఇక్కడ ఏపి నుండి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పారు. తాను కూడా సీనియర్ నాయకులు రఘువీరారెడ్డితో కలిసి ఈ నెల 8వతేదీ వరకు ప్రచారంలో పాల్గొంటానన్నారు. అదేవిధంగా హిందూపురం నాయకులు కూడా వివిధ చోట్ల ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన హింసాత్మకంగా సాగుతోందని విమర్శించారు. అప్రజాస్వామికం, శాంతియుతంగా పోరాటాలు చేస్తే వారిపై దాడులు చేయడం, ప్రతిపక్షాలను అణిచివేయాలనుకోవడం దారుణమన్నారు. ఏపిలో కాంట్రాక్టర్లకు బిల్లులు రావాలంటే ప్రభుత్వానికి 40 శాతం పర్సంటేజీలు ఇవ్వకపోతే బిల్లులుకాని దుస్థితి నెలకొందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అన్ని ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల విజయవాడలో కాంగ్రెస్ అధ్యర్యంలో జరిగిన బహిరంగసభకు ప్రజల నుండి అనూహ్యమద్దతు వచ్చిందన్నారు. ప్రజల్లో నిశ్శబ్ద విప్లవం వస్తోందన్నారు. 2024 తరువాత 2029 ఎన్నికలలోపు ఏపిలో వైసిపి, టిడిపి, జనసేనలో ఏదో ఒక పార్టీ మాత్రమే వుంటుందని మిగిలినవి వుండవన్నారు. ఆ మూడు పార్టీలకు రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం రానుందని గతంలో కాంగ్రెస్ హామి ఇచ్చిన విధంగా ఏపికి ప్రత్యేకహోదా, వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు అన్ని పార్టీలు అనుకూలమేనని లేఖలు ఇచ్చినప్పటికి తాము ఆనాడు అధికారంలో వున్నందున విభజనకు కాంగ్రెసే కారణమన్న నిందను ప్రజలు మోపారని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లామాజీఅధ్యక్షులు కోటా సత్యం, కెటి శ్రీధర్, ఆదిమూర్తి, రవూఫ్, అమానుల్లా, యూనుస్, జమీల్, రామాంజినేయులు, పెనుకొండ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు పదుల వయసులో...ఆరు బాధ్యతలు...!

- ప్రభుత్వ విద్యకు పట్టం
- మెరుగైన బోధనకు చర్యలు
- పకడ్బంధీగా భోజన పథకం అమలు
- పది పరీక్షలకు నైట్ విజన్‌తో విద్యార్థుల సన్నద్ధం
- ఆరు పదుల వయసులోనూ అలుపెరుగని వైనం
- ఇదీ జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరామ్ పనితీరు



నైట్ విజన్ కార్యక్రమం నిర్వహిస్తున్న డీఈవో ఎం.సాయిరామ్ (ఫైల్)



డీఈవో ఎం.సాయిరామ్

**అనంతపురం న్యూటౌన్, మే 1 ప్రభాతవార్త**

ఆరు పదుల వయసులోనూ చలాకీగా కనిపిస్తారు. నవ యువకుని వలె పని చేస్తారు. ఆటలు.. పాటల్లోనూ ప్రతిభాపాటవాలు ప్రదర్శించి ఔరా అనిపిస్తారు. ప్రతి ఫైలునూ క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ సరిగా ఉంటేనే ఆమోదిస్తారు. ఎక్కడా విమర్శలకు, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతను ప్రదర్శిస్తారు. బోధనా ప్రమాణాలు మెరుగుపరచి.. ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు చర్యలు చేపడుతున్నారు. విధి నిర్వహణలో ఉద్యోగులకు ఆదర్శంగా.. మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఇంతకీ ఆయనెవరో కాదు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎం.సాయిరామ్.

**పనే ప్రత్యక్ష దైవం...** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ)గా సాయిరామ్ ఈ ఏడాది ఫిబ్రవరి 12న బాధ్యతలు స్వీకరించారు. సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ (డీపీసీ)గా, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏపీసీ)గా కూడా వ్యవహరిస్తున్నారు. 1-10-2021 నుంచి రాష్ట్ర జవహర్ బాలభవన్ డైరెక్టర్‌గా, విద్యాశాఖ లీగల్ డిప్యూటీ డైరెక్టర్‌గా, మిగతా 2 లో

# పోలీసు నిర్బంధం నడుమ జగనాసుర దిష్టిబొమ్మ ఛిద్రం



జగనాసుర దిష్టిబొమ్మ ఛిద్రంచేస్తున్న దృశ్యం

**రాయదుర్గం, మే 1, ప్రభాతవార్త:** జగన్ రెడ్డి దుష్ట పాలన కన్నా రావణాసుర రాక్షస రాజ్యమే మెరుగనివిస్తాందని మాజి మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు దుయ్యబట్టారు. జగనాసుర పేరుట అవినీతి, అక్రమాల పదితలల దిష్టి బొమ్మను పోలీసుల నిర్బంధం నడుమ నడిరోడ్డుపై సోమవారం చించివేశారు. అనంతరం మాట్లాడుతూ జగన్ అన్ని వర్గాను అణచివేస్తూ, ప్రజాస్వామ్యనికి పాతరెస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జగన్ మాఫియా పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంపై అయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రతిపక్షాల నిరసనలను పోలీసు బలంతో అడ్డుకుంటున్న జగన్ తన పాపాలను, తప్పిదాలను ఇంకెన్నాళ్లు కప్పిపుచ్చుకోగలరని ఆయన ప్రశ్నించారు. అరకొర సంక్షేమాలతో బడుగులకు సీఎం తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పాలన నలుగురు రెడ్ల చేతిలో నలిగిపోతోందన్నారు. అభివృద్ధి ఎక్కడా ఇనుమంతైనా అగుపించడం లేదన్నారు. జగన్ రెడ్డి పాలనపై విసుగు చెందిన బడుగు బలహీన వర్గాలతో పాటు మైనార్టీలు వైసీపీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే అందుకు తాజా సాక్ష్యమన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇసుక, అక్రమ మద్యం వ్యాపారాలను యథేచ్ఛగా సాగిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో మెజారిటి వైసీపీ ఎమ్మెల్యేలకు అక్రమ ఆసుకే ప్రధాన అధాయ వనురుగా మారిందన్నారు. లక్షల కోట్లు అక్రమంగా సంపాదాస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ఇంకా ధన దాహం తీరలేదని అగ్రహం వ్యక్తం చేశారు. జగన్ దుర్మార్గాలను, దాష్టికాలను ప్రజలకు తెలియజేయడానికి టిడిపి పార్టీ రాజీలేని పోరాటం సాగాస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి జగన్‌రెడ్డిని పాగన్పఉతామని కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మడల కన్వీనర్ కురుబ హనుమంతు, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, మాజి కౌన్సిలర్లు టంకశల హనుమంతు, పోరాళ్ల పుకుసోత్తం, బండి భారతి, టిన్టీయుసి మల్లేస్, వెంకటేశులు, ఎస్సీ సెల్ మల్లి, బిసి సెల్ పూజారి తిమ్మయ్య, నాయకులు తాప్పేస్వామి, పైతోట అంజి, డబ్బిడి శివ. వేణు. సిమెంటు శినా, కెడిమి తిప్పేస్వామి, సోము, సర్పంచ్ నాగరాజు, అశోక్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన విఫ్ కాపు



విరాళం అందజేస్తున్న దృశ్యం

**రాయదుర్గం, మే 1, ప్రభాత వార్త:** ముత్యాలమ్మ దేవాలయ నిర్మణానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి 50వేల రూపాయలు అర్థిక సాయం అందిచారు. కనేకల్ మండలం ఎన్ హనుమాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ దేవాలయ నిర్యాణానికి కనేకల్ రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు పి. తిప్పయ్య చౌదరి సూచన మేరకు విఫ్ విరాళం అందిచారు, ఎస్సీ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా మేడే వేడుకలు



మేడే జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రం లేపాక్షిలో నీలం రాజశేఖర్ రెడ్డి నగర్‌లో 137వ మేడే సందర్భంగా ఎఐటియుసి జెండాను సీనియర్ నాయకులు నారాయణరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని నిత్యం సుఖదుఃఖాలను లెక్కచేయకుండా కార్మిక శక్తిని చాటుతూ ఎన్నో వ్యవస్థల్లో విలువలు చాటుకుంటూ నేటి సమాజానికి కష్టజీవులుగా వున్న కార్మికుల గొప్పదనం చరిత్రలో మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, మండల సహాయ కార్యదర్శి మంజునాథ్, ఐదుకాళ్ల సదశివానగర్ శాఖ కార్యదర్శి మారయ్య, లేపాక్షిశాఖ కార్యదర్శి బాలు, నాయకులు, సహాయ కార్యదర్శి గుల్జర్ మమతా, రోజ, సుమిత్ర, పారహన, శైలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలు

### - మే డే ఉత్సవాల్లో జాఫర్ పిలుపు



మేడే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, మే 1 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కబంధ హస్తాల్లో కార్మిక చట్టాలు నలిగిపోతున్నాయని, వాటిని పరిరక్షించుకోవడమే ధ్యేయంగా కార్మిక, కర్షక సంఘాలు పోరాటం చేయాల్సి ఉంటుందని సిపిఐ జిల్లా కార్దయర్శి, మాజీ ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కళ్యాణదుర్గంలో ఆర్టిసి డిపో ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసిన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన జరిగిన మేడే సంబరాలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు ఆర్టిసి టెన్త్ క్లాస్ యూనియన్ జిల్లా నాయకులు ఖాన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. 137 ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న చట్టాల పరిరక్షణతో ముందుకు సాగుతున్నారని 44 చట్టాలను కాపాడుకుంటూ, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు పరచుకున్నారన్నారు.

# శ్రీ పోతులూరి వీరబహ్మేంద్ర స్వామి ఆరాధన, రథోత్సవ వేడుకలు

**బెలుగుప్ప, మే 1 ప్రభాతవార్త**



రథోత్సవ దృశ్యం

మండలకేంద్రంలో శ్రీ పోతులూరి వీరబహ్మేంద్ర స్వామి ఆరాధన, రథోత్సవ వేడుకలు నిర్వహించామని ఆలయ ధర్మకర్త ఈశ్వర్‌రెడ్డి, తెలిపారు. సోమవారం రోజు గంగపూజ, కలిశ స్థాపన, నవగ్రహ పూజ, హోమం, రథబలి, వీరబ్రహ్మేంద్ర స్వామిని పుర వీధుల గుండా ఊరేగంపు జరిపారు. అందులో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వచ్చిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విరుపాక్ష స్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పి



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఎస్‌పి కంజాక్షన్

**హిందూపురం టౌన్, మే 1 ప్రభాతవార్త**

హిందూపురం నూతన పోలీసు సబ్‌డివిజన్ డిఎస్‌పిగా కంజాక్షన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలో రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌పైన ఏర్పాటు చేసిన నూతన డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన కంజాక్షన్‌కు పలువురు పోలీలు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మేడే వేడుకలు



మేడే వేడుకల్లో వేణుగోపాల్‌రెడ్డి

**హిందూపురం టౌన్, మే 1 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో వైకాపా మాజీ సమన్వకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బైకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో మేడే సందర్భంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు శివశంకర్, తదితరులు పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి లక్ష 10వేల సాయం



రైతు కుటుంబానికి లక్ష 10వేల అందిస్తున్న దృశ్యం

**రాయదుర్గం, మే 1, ప్రభాతవార్త:** పంటలు పండకా అప్పుల పాలై ఆత్మహత్య చేసేకున్న రైతు దంపతుల కుటుంబానికి మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు అండగా నిలచారు. కనేకల్లు మండలం బెణికల్లు గ్రామంలో బోయ ఆనంద్ అతని భార్య అక్కి అప్పుల బాధతో మూడు రోజుల క్రితం పొలంలోనే పురుగుల మందు తాగారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు మరణించారు. దీంతో అభంశుభం తెలియని వారి ముగ్గురు పిల్లలు అనాధలయ్యారు. విషయం తెలుసుకున్న కాలవ శ్రీనివాపులు సోమవారం మండల టిడిపి నాయకులతో కలసి బెణికల్లు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఏడావిన్న వయసు కూడాలేని ముగ్గురు పిల్లలు అనాధలుగా మారథం నాయకులరు కలసిదేసింది. నాయకులు తలాకొంత సాయపడగా. రాయదుర్గం టిడిపి తరుపున అక్షా పది వేలు నగదు సహన్ని అందించి అసిల్లలకు ధైర్యం చెప్పరు. వారి పరిస్థితిని తమ పార్టీ అదినేత దృష్టికి తీసుకెల్లి, ఎన్టీఆర్ ట్రస్టుద్వారా ఒకపిల్లాడికి చదువుసాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, మాజి సర్పంచ్ రమేష్, బోయ ఎర్రిస్వామి, కురుబ నాగరాజు, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి 18 గొర్రెలు మృతి

### - 2 లక్షల ఆసస్థి నష్టం



పిడుగు పాటుకు మృతి చెందిన గొర్రెల వద్ద రోదిస్తున్న కాపరి

**బొమ్మనహాళ్, మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తూరులో నివాసం ఉండు కురుబ లింగారెడ్డికి చెందిన గొర్రెల దొడ్డి సమీపంలో సోమవారం తెల్లవారు జామున పిడుగుపడి 18 గొర్రెలు మృతి చెంది రూ. 2 లక్షలు నష్టం వాటిల్లిందని రైతు కన్నీరు, మున్నీరై తెలిపారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ.. గొర్రెల దొడ్డి సమీపంలో పిడుగుపడే సమయంలో సమీపంలోనే ఉన్నామని ఉదయం గొర్రెలను మేత కోసం వదలగా, అందులో 18 గొర్రెలు మృతి చెంది ఉన్నాయని, వారు తెలిపారు. మృతి చెందిన గొర్రెలను మండల పశువైద్యాధికారి వెంకటరెడ్డి శవపరీక్ష నిర్వహించి నివేదికను జిల్లా పశువర్ధకశాఖకు పంపినట్లు వారు తెలిపారు. తహశీల్దారు శ్రీనివాసులు సైతం మృతి చెందిన గొర్రెలపై జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపినట్లు వారు తెలిపారు.

# ఘనంగా మేడే దినోత్సవం



హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఎగరేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో సోమవారం కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి కార్మికుల అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్మిక, కర్షక రైతు కూలీల దినోత్సవం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం వి.రామాంజినేయ, హమాలీ సంఘం యూనియన్ అధ్యక్షులు పెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల సిఐటియు కమిటీ మెంబర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ యూనియన్, విఆర్ఏల యూనియన్, వైకెపి విఏఒల యూనియన్, కార్మికులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# స్పందన గ్రీవెన్స్‌లో అత్యదికంగా రెవెన్యూ సమస్యలే

**మొదటి పేజీతరువాయి...** వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల భవనాలను గ్రౌండ్ కానిది వెంటనే గ్రౌండ్ చేసి వివిధ స్థాయిలో ఉన్నవాటిని ఆగస్టు 30వ తేదిలోగా పూర్తీ చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద మంజూరైన పనులను వెంటనే గ్రౌండిగ్ చేయాలని, అనంతరం జిజిఎంపి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి వచ్చే శనివారం లోపు 100 శాతం పనులు గ్రౌండింగ్ పూర్తీ కావాలన్నారు. హౌసింగ్ ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ప్రతివారం కేటాయించిన లక్ష్యాలను పూర్తీ స్థాయిలో చేరుకోవాలన్నారు. ఈ నెల 2వ తేదిన మంగళవారం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (హౌసింగ్) అజయ్‌జైన్ జిల్లాకు రానున్నారని, మంగళవారం ఉదయం 11 గంటలకు పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హౌసింగ్‌పై ఎంపిడిఓలు, హౌసింగ్ ఎఇలు, డిఇలు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాలన్నారు. డ్వామా పరిధిలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించి రూ. 7 కోట్ల బిల్లులను సోమవారం సాయంత్రంలోపు అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా మాధవరాజు స్వామి జాతర

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**కనగానపల్లి, మే 1 ప్రభాతవార్త :** మండలంలోని బద్దలాపురం గ్రామంలో సోమవారం మాధవరాజుల స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. స్వామివారి మూల విరాట్‌కు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్, జడ్పిటిసి మారుతి ప్రసాద్, స్థానిక సర్పంచు సంధ్య, బొనగిరి దినేష్‌రెడ్డి, ఎంపిటిసిలు సావిత్రమ్మ, లద్దు సురేష్, నలపగారి కృష్ణారెడ్డి, మండల నాయకులు, గంగుల సుధీర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 5లోగా ఉద్యోగులు, పెన్షనర్లు ఈ కెవైసి చేయించుకోవాలి

**కొత్తచెరువు, మే 01, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా ఖజానా యూనిట్‌లోని ఉద్యోగులు, పెన్షనర్లు ఈ నెల 5వ తేదిలోపు ఈ కెవైసిని పూర్తి చేసుకోవాలని జిల్లా ఖజానా మరియు గణాంక అధికారి కెకె నాగమల్లికా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదిలోపు ఉద్యోగులు పెన్షన్‌దారులు తప్పకుండా https;//herb.apcfss.in వెబ్‌సైట్ నందు ఈ కెవైసి పూర్తి చేయాలని ఆమె కోరారు. లేని యెడల జీతభత్యాలు, పెన్షనర్లకు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుందని, అందుకు మీరే బాధ్యులని ఆమె తెలియజేశారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



సాయిప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తచెరువు, మే 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులో వివిధ కారణాలతో గాయపడ్డ, మరణించిన వారి కుటుంబాలను పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోమవారం పరామర్శించారు.



గాయపడ్డ మాజీ ఎంపిపిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

తొలుత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న మాజీ ఎంపిపి నాగమణిని ఆమె స్వగృహంలో పరామర్శించారు. అనంతరం హిందూపురం రోడ్డు ప్రమాదంలో మరణించి యువకుడు దాదాపీర్ కుటుంబ సభ్యులను, అలాగే వడదెబ్బతో మృతి చెందిన సాయి ప్రవీఫ్, గుండెపోటుతో మృతి చెందిన టి.వి. మెకానిక్ దాదా పీర్‌ల కుటుంబ సభ్యులను వారి స్వగృహాలకు వెళ్ళి ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే ఇటీవల పశువుల మేత కొరకు సమకూర్చుకున్న కెంపుల లక్ష్మి గడ్డి వాము దగ్ధమైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సంఘటనా స్థలాన్ని పరిశీలించి కొంతమేరా ఆర్థిక సహాయం అందించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి నల్లమాడ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రాధమ్మ, నాగరాజు, అంగడి సోమశేఖర్ రెడ్డి, దాల్‌మిల్ సూరి, యుగంధర్, ఆవుల అశోక్, డీలర్ మారుతి, అంగడి సత్తి, తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో 284 అర్జీలు

**మొదటి పేజీతరువాయి...** వున్నాయని, అలాగే రీఓపెన్ చేయాల్సినవి 27 అర్జీలు వున్నాయని వాటిని వెంటనే రీ ఓపెన్ చేసి అర్జీలను పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. 36 గ్రీవెన్స్‌లను ఇంకా ఓపెన్ చేయలేదని, సంబంధిత అధికారులు వాటిని ఓపెన్ చేసి పరిష్కరించాలన్నారు. సరైన పద్దతిలో ఫోటోలను కూడా అప్‌లోడ్ చేయడంలేదని, వాటిపై అవగాహన వున్న వారిని ఏర్పాటు చేసి సక్రమంగా అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించినప్పుడే అర్జీదారులు సంతృప్తి చెందుతారన్నారు. జిల్లా అధికారులు సెలవులపై వెళుతున్నప్పుడు మెసేజ్ చేసి వెళుతున్నారనా న్నరు. ఇకపై సెలవుపై వెళ్లే అధికారులను 24 గంటల ముందే నిర్ణీత దరఖాస్తులో పంపాలన్నారు. సెలవులో వున్నప్పటికి లేదా ఆదివారంలో సైతం ఫోన్‌లో అందుబాటులో వుండాలన్నారు. ఇతర శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన పనులు కూడా వుంటాయి కావునా అధికారులు అందుబాటులో వుండాలన్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారుల నుండి మండల, గ్రామస్థాయి వరకు అధికారులు వుంటారని కనుక ఏదైనా కార్యక్రమాలపై సూచనలు జారీ చేయాల్సి వస్తే ముందస్తుగా తెలియచేస్తే అందుకు సంబంధించి క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు జారీ చేయడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి అందుకు ముడిపడి వున్న శాఖలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. మనబడి నాడు - నేడుకు సంబంధించి జూన్ రెండవ వారంలోపు అదనపు గదులు, టాయిలెట్లు, ప్రహరీగోడలు, మరమ్మతులు, తదితర పనులు పూర్తి చేయాలన్నారు. బిల్లులు అన్నింటిని కూడా ప్రభుత్వం చెల్లింపు చేసినందున గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అర్బన్ కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు

### - కెకె కట్ చేసిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

**అనంతపురం అర్బన్, మే 1 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మేడే సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. 1923 నుంచి ప్రతి సంవతసర్ం ఇండియాలో మే ఒకటిన ప్రపంచ కార్మికుల ఉత్సవం జరుపుకుంటామన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని వెలుగెత్తి చాటిన కారల్ మార్క్స్ నినాదం కార్మికులను ఆకర్షించడంతో అమెరికాలోని చికాగో నగరంలో మొదటిసారిగా 1886లో కార్మికులు ఆందోళన బాట పట్టారని, ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. నగరంలోని కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, డివిజన్ ఇన్‌చార్జులు, మాజీ కార్పోరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు

# పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాన్వాయ్‌పై చెప్పులతో దాడి

**మొదటి పేజీతరువాయి...** ప్రేక్షక పాత్ర వహిస్తూ చేతులెత్తేశారు. ఈ సందర్భంలో అసమ్మతి నేతలప్రతిఘటనను అతికష్టం మీద అధిగమిస్తూ చాలకూరు పంచాయితీ గుడ్డం నాగేపల్లిలో జరిగే గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే తరలి వెళ్లారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో పెనుకొండ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో రేణుకానగర్ వాసులకు నచ్చజెబుతూ పరిస్థితి సర్దుమనిగేలా చేయడం ఎమ్మెల్యే కార్యక్రమం యదావిధిగా కొనసాగించడానికి ప్రజలను సమాయత్తం చేయడం జరిగింది

**అసమ్మతి నేత నాగభూషణ్‌రెడ్డి అరెస్టు :**

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న గడపగడప కార్యక్రమాన్ని అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనంపై చెప్పుల వర్షం కురిపించిన అసమ్మతి నేత నాగభూషణ రెడ్డిని పెనుకొండ సిఐ కరుణాకర్‌రెడ్డి, కియా ఎస్ఐ వెంకటరమణలు ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేసి సోమందేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స

**పోలీస్ స్టేషన్‌పై వైసీపీ శ్రేణుల ప్రతిదాడులు :**

తమ అభిమాన నేత శంకరన్నను అవమానించిన నాగభూషణ్‌రెడ్డి తదితరులపై సోమందేపల్లి మండల నాయకులు జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి వెంకట రత్నం, సోమందేపల్లి ఉపసర్పంచు వేణులు ఆగ్రహం వెల్లబుచ్చుతూ వందలాదిమంది అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాగభూషణ్‌రెడ్డిపై తిరుగుబాటు చేశారు. ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తిని కుర్చిలో కూర్చోపెట్టి రాచమర్యాదలు చేస్తారా అంటూ పోలీసులపై మండిపడ్డారు. ఐదు నిమిషాలు తమకు సమయం కేటాయిస్తే వాడి అంతు చూస్తామని హుంకరిస్తూ చెప్పులు మీకే కాదు మాకు కూడా ఉన్నాయంటూ నాగభూషణ్‌రెడ్డి తదితర వర్గీయులపై పోలీస్‌స్టేషన్‌లోకే చెప్పులు విసిరారు. దీంతో సిఐ కరుణాకర్, ఎస్ఐ వెంకటరమణలు ఆందోళన కారులను శాంతింప చేస్తూ చట్టం తనపని చేస్తుందని, ఇప్పటికే పలు సెక్షన్ల కింద వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, గొడవలకు ఇది సమయం కాదని నచ్చజెప్పారు.

**గొడవలకు ఆర్థిక మూలాలు దెబ్బతీయడమే ప్రధాన కారణమా..? :**

కొంత కాలంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, అతని సోదరులు అనుంగ్ అనుచరులు మండల వైసీపీ నాయకులు నాగభూషణ్‌రెడ్డికి సంబంధించిన ఆర్థిక మూలాలు దెబ్బతీయడమే ప్రస్తుత గొడవలకు కారణమని పలువురు పేర్కొంటున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీని అధికారంలోకి తసీఉకురావడానికి, శంకర్‌నారాయణను ఎమ్మెల్యే చేయడానికి చిత్తశుద్ధితో పని చేసి లక్షలాదిరూపాయలు పార్టీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టి శంకరన్నను ఎమెమల్యేగా గెలిపించడంలో ప్రదాన పాత్ర పోషించిన నాగభూషణరెడ్డిని ఎమ్మెల్యే కొందరు మాటలతో విస్మరించడమే ప్రస్తుత గొడవలకు ప్రధాన కారణంగా పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా కోట్లాది రూపాయల రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇటీవల ఎమ్మెల్యే ధెబ్బతీశారని, అందుకు పర్యవసనమే నేటి గొడవ అని మండలంలోని చాలా మంది బాహాటంగా పేర్కొనడం గమనార్హం.

**పోలీసుల వైఫల్యం :** ఎమ్మెల్యే గడపగడప కార్యక్రమాన్ని దేగల కన్నులతో పర్యవేక్షించాల్సిన డివిజన్ స్థాయి పోలీసులు, స్థానిక పోలీసుల నిర్లక్ష్యం వహించడంతోనే నేడు జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా దాపురించిందని పలువురు పేర్కొంటున్నారు. సమస్యాత్మక పంచాయితీలో కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన పోలీసులు చేతులెత్తేయడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**అసమ్మతి నాయకుడు నాగభూషణ్‌రెడ్డి సస్పెండ్ :**

ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు వ్యతిరేకంగా కొన్ని వర్గాలను పురిగొలిపి గడపగడప కార్యక్రమం అబాసుపాలు కావడానికి కారణమైన వైసీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగభూషణ్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు శంకర్‌నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నియమావలిని ఉల్లంఘించే ఎవరికైనా ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయని ఘాటుగా హెచ్చరించారు.

# ఆరు పదుల వయసులో... ఆరు బాధ్యతలు...!



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న డీఈవో

**మొదటి పేజీ తరువాయి...** ఏపీ ఆన్‌లైన్ లీగల్ కేసెస్ మేనేజ్‌మెంట్ సిస్టం నోడల్ ఆఫీసర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆరు పదుల వయసులో ఆరు బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించడం విశేషం. ఇందుకు కారణం పనిని దైవంగా భావించడమే. ఉదయం నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు డీఈఓ కార్యాలయంలోనే ఉండి పనులను సకాలంలో పూర్తి చేసుకుంటూ వెళ్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ... కిందిస్థాయి ఉద్యోగులను సమన్వయం చేసుకుని ముందుకెళ్తున్నారు. త్వరలో జరిగే ఆర్జేడీ పదోన్న తుల్లో ఆ అధికారి పేరు నాల్గో స్థానంలో ఉండటం సాయిరామ్ పనితీరుకు నిదర్శనం.

**పకడ్బందీగా గోరుముద్ద పథకం...** ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరు ముద్ద పథకం కింద మధ్యాహ్న భోజనం పకడ్బందీగా అమలయ్యేలా డీఈఓహోదాలో చర్యలు చేపట్టారు. కరచూ పాఠశాలలను సందర్శించడం.. మెనూప్రకారం భోజనం పెడుతున్నారా లేదా.. నాణ్యతగా వండుతున్నారా.. లేదా క్షుణ్ణంగా పరిశీలించి.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దారు. మధ్యాహ్న భోజనం మరింత రుచికరంగా.. పౌష్టికంగా అందించి విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేందుకు కృషి చేశారు.

**ప్రతిష్టాత్మకంగా పది పరీక్షలు....** పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం డీఈవో ఎం.సాయిరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు ఇంటి వద్ద ఎలా ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకుని, వారిని సన్నద్ధం చేసేందుకు రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నైట్ విజన్ పేరుతో జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలు ప్రారంభమయ్యే వరకు నైట్ విజన్ నిర్వహిస్తూ ఇతర జిల్లాల డీఈవోలు, డీవైఈవోలు, ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లకు ఆదర్శంగా నిలిచారు.

**మనసుతో పని చేస్తేనే విజయం...** ప్రభుత్వ ఉద్యోగం ఒక వరం. విద్యా రంగంలో సేవ చేసే అవకాశం రావడం అదృష్టం. నాకు బాధ్యతలు అధికంగా ఉన్నాయని ఎప్పుడూ బాధపడలేదు. నాపై ఉన్నతాధికారులకు నమ్మకం ఉంది కాబట్టే బాధ్యతలు అప్పగించారని అంటారు డీఈవో ఎం.సాయిరామ్. వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానీయను. మనం చేసే పనిని మనసుతో చేస్తే తప్పకుండా విజయం సాధించగలం. నేను ఉద్యోగంలో చేరినప్పుడు ఎంత చలాకీగా, ఉత్సాహంగా పని చేశానో.. రిటైర్డ్ వయసు వచ్చినా అదే విధంగా ఉన్నాను. విధులు భారంగా కాదు.. బాధ్యతగా నిర్వర్తించాలి. నిర్లక్ష్యం దరి చేరకుండా ఎప్పటి పనులు అప్పుడు, నిర్దేశిత లక్ష్యాలను గడువులోపు పూర్తి చేసినపుడు అనిర్వచనీయమైన సంతోషం కలుగుతుందని డీఈవో అన్నారు.

# జగన్న సంక్షేమ పథకాలతో అందరికీ లబ్ది

**కళ్యాణదుర్గం, మే 1 ప్రభాతవార్త :** పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణం రాధాస్వామి ఆశ్రమం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను చేపట్టి ప్రతి గడపకు తిరిగి వారి సమస్యలు వింటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తూ మన ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరిస్తూ పతకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

